క్లుప్తంగా

ముఖ్యమంత్రి సమక్షంలో సొంత గూటికి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న భిక్షపతి, తదితరులు

మొయినాబాద్‌రూరల్: చేవెళ్లలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఎత్‌మార్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ మేకగూడం భిక్షపతి అన్నారు. ఆరునెలల క్రితం బీఆర్ఎస్‌లో చేరిన ఆయన గురువారం సొంతగూటికి చేరారు. చేవెళ్ల ఇన్‌చార్జి భీంభరత్, ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్‌ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కండువా కప్పుకున్నారు.

ప్రచార జోరు..

మొయినాబాద్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి, కొడుకు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని బాకారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి కుమారుడు రాజ్‌ఆర్యన్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. అదే విధంగా హిమాయత్‌నగర్‌లో మహిళలతో కలిసి అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి ఇంటింటికి తిరిగి మహిళలతో ముచ్చటించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తన భర్తను గెలిపించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. దీంతో అటు అభ్యర్థి రంజిత్‌రెడ్డి భార్య, కుమారుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కుటుంబ సభ్యులు ప్రచారంలో దూసుకుపోతున్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

షాద్‌నగర్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి రవికుమార్

కొత్తూరు: మాదిగల పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ ఈ నెల 4న హైదరాబాద్ పట్టణంలో ధర్నాను చేపట్టడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్లు షాద్‌నగర్ ఇన్‌చార్జి పెంటనోళ్ల రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మండలంలో గురువారం పలువురు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికలు, త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కేవలం మాలలకు మాత్రమే అవకాశం ఇచ్చినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు జరిగిన అన్యాయంపై హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడానికి మందకృష్ణ సిద్ధమైనట్లు తెలిపారు. నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చెన్నగళ్ల అశోక్, బుర్ర రాంచంద్రయ్య, ఆనంద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చేగూరు బస్సు పునరుద్ధరణ

హర్షం వ్యక్తం చేసిన ఆయా గ్రామాల ప్రజలు

నందిగామ: కరోనా నుంచి బంద్ అయిన షాద్‌నగర్–చేగూరు బస్సు ఎట్టకేలకు గురువారం పునఃరుద్ధరణ కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బస్సును ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేసి కొంత మంది గ్రామస్తులు బస్సులో ప్రయాణించారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ.. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో బస్సు పునఃరుద్ధరణ జరిగిందని ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. షాద్‌నగర్ నుంచి నందిగామ, అంతిరెడ్డి గూడ, నర్సప్పగూడ, చేగూరు, బండోనిగూడ, బుగ్గోనిగూడ గ్రామాలకు రోజుకు మూడు ట్రిప్పులు రాకపోకలు కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగ నర్సింహాయాదవ్, ఎంపీటీసీ దేపల్లి కుమార్‌గౌడ్, బుగ్గ నర్సింహా, రవీందర్, బాల్‌రాజ్,కృష్ణయ్య ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీని ఓడిద్దాం.. దేశాన్ని రక్షిద్దాం

సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు

షాద్‌నగర్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించుకుందామని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో విశ్రాంత ఉపాధ్యాయుడు జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. దేశ సంపదను కార్పొరేట్ శక్తులైన ఆదానీ, అంబానీలకు అప్పజెప్పి పేదలపై నిత్యావసర వస్తువుల ధరల భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. మోదీ హటావో–దేశ్‌కీ బచావో అనే నినాదంతో ఇండియా కూటమి అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు బుద్ధులజంగయ్య, రాజు, బాదేపల్లి సిద్ధార్థ, ఖలీల్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన

ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి



చేవెళ్ల: పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న రంజిత్‌రెడ్డి

చేవెళ్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సుస్థిర పాలన అందుతుందని, చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించటం ఖాయమని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం మండలంలోని పలుగుట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీ రంజింత్‌రెడ్డి సమక్షంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో పీఎస్ఎస్ చైర్మన్ మల్లారెడ్డి, అల్లాడ ప్రసాద్, పాండు తదితర నాయకులు వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరు కలిసిమెలిసి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించేలా కృషి చేయాలని తెలిపారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీకోసం పనిచేసిన వారికి తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి చేవెళ్ల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని తనను గెలిపించాలని కోరారు. అదేవిధంగా మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో మండల నాయకుల సమక్షంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బచ్చన్నగారి హన్మంత్‌రెడ్డి, మల్లారెడ్డి, అంజిరెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింలు, శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, వాసదేవరెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జంగారెడ్డి, కార్తిక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అభిలాష్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సురంగల్ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

మొయినాబాద్: మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం మొయినాబాద్‌లోని పార్టీ కార్యాలయం వద్ద చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రంజిత్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ నాయకుడు గౌతంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, సాయిరెడ్డి, రాజు, మహేష్‌గౌడ్, బంటి, సందీప్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండల అధ్యక్షుడు మాణయ్య, నాయకులు గడ్డం వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కేబుల్‌రాజు, కృష్ణారెడ్డి, నర్సింహ్మగౌడ్, మాణిక్యం, చంటి తదితరులు ఉన్నారు.

కష్టపడి పనిచేస్తే గెలుపు ఖాయం

టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్



మొయినాబాద్‌రూరల్: బాకారంలో మాట్లాడుతున్న షాబాద్ దర్శన్, తదితరులు

మొయినాబాద్‌రూరల్: ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేస్తే కాంగ్రెస్ గెలుపు ఖాయమని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, జిల్లా నాయకుడు దేవరంపల్లి మహేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా చేవెళ్ల యూత్ కాంగ్రెస్ బి–బ్లాక్ మాజీ అధ్యక్షుడు ఎలిగేపల్లి శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం గ్రాం. దీజీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో షాబాద్ దర్శన్, మహేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మోత్కుపల్లి రాములు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు వెంకటాపూర్ బాలరాజ్, తొమ్మిడి వెంకట్‌రెడ్డి, నర్సింహ్మా, రాములు, చంగలి వెంకట్‌రెడ్డి, మాణయ్య, రవీందర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, అమ్డాపూర్ జగన్‌రెడ్డి, అజీజ్‌నగర్ మాడి జైపాల్‌రెడ్డి, పాలమాకుల కృష్ణ, బుర్ర సురేష్, ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి కుమారుడు రాజ్‌ఆర్యన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా..

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేవెళ్ల నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించేందుకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పెంటారెడ్డి, రమ్యశ్రీ, జెడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, ఎజాస్, రాజశేఖర్‌రెడ్డి, యాదిరెడ్డి, అస్లాం, కృష్ణారెడ్డి, బల్వంత్‌రెడ్డి, హుస్సేన్, శంకరయ్య, ప్రవీణ్‌కుమార్, చంద్రమౌళి, శ్రీనాథ్, వెంకటేశం తదితరులు ఉన్నారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

షాబాద్: ప్రతిపక్షాల మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హైతాబాద్, హైతాబాద్ తండాలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, చెన్నయ్య, నర్సింహులు, మల్లేష్, అశ్విణి, ఎంపీటీసీలు జయమ్మవెంకట్‌రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, మల్లేష్, అశోక్, మాజీ సర్పంచ్‌లు జనార్దన్‌రెడ్డి, బుచ్చయ్య, సత్యం, రవీందర్, రవీందర్‌నాయక్, సత్యం తదితరులున్నారు.

రాష్ట్రాభివృద్ధిని విస్మరించిన బీఆర్ఎస్

ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు



షాద్‌నగర్‌రూరల్: ఇంటింటి ప్రచారంలో నాయకులు

షాద్‌నగర్‌రూరల్: దేశంలో సుపరిపాలన అందించడం బీజేపీతోనే సాధ్యమని జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్‌గుప్తా అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చౌలపల్లి, కిషన్‌నగర్ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి డీకే.అరుణకు మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించిందని ఆరోపించారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. పాలమూరు నుంచి అభ్యర్థి డీకే.అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మల్లేష్, లింగం, వెంకట్‌రెడ్డి, పవన్‌కుమార్, నర్సింలు, గోవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, నర్సింలు, గోవింద్, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: బీజేపీ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేస్తున్న డీకే అరుణను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ వైస్ ఎంపీపీ నర్సింహాయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో బీజేపీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గెల్వారెడ్డి, శేఖర్, కృష్ణ, పాండు, రాజు, శివ, మహేశ్, అమ్రేశ్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించి దేశాభివృద్ధికి పాటుపడాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన నందిగామతో పాటు మేకగూడ, రంగాపూర్, అప్పారెడ్డిగూడ, ఈదులపల్లి, మామిడిపల్లి, చేగూరు, నర్సప్పగూడ తదితర గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

జోరుగా ఇంటింటి ప్రచారం



చనువెళ్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చేవెళ్ల: దేశంలో బీజేపీ పాలనతోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని చనువెళ్లి, ఇక్కారెడ్డిగూడ, కొకుంట్ల గ్రామాల్లో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి బీజేపీకి ఓటు వేసి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించి మోదీకి కానుకగా అందించాలని కోరారు. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రధానిగా మోదీయే అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంత్‌రెడ్డి, నాయకులు శివానందం, చెన్నారెడ్డి, రాంరెడ్డి, సత్యయ్య, అభిలాష్, చంద్రశేఖర్, వైభవ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలి

షాబాద్: పార్టీ కార్యకర్తలు బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయానికి సమష్టిగా కృషి చేయాలని బీజేవైఎం స్వచ్ఛ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నరెడ్లగూడలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు నిరంతరం కష్ట పడాలన్నారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పేద, బడుగువర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. చేవెళ్ల పార్లమెంటు స్థానంలో అత్యధిక మెజార్టీతో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మహేందర్, రవీందర్, నరేశ్, రాజేశ్, వినయ్, రాజు, నరేశ్, సాయి, తదితరులు ఉన్నారు.

ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తాడు

అభ్యర్థి చల్లా సతీమణి అశ్లేషరెడ్డి



చేగిరెడ్డి ఘనాపూర్‌లో మహిళలతో మాట్లాడుతున్న అశ్లేషరెడ్డి

కొందుర్గు: ఆశీర్వదించి గెలిపిస్తే ఐదేళ్ల పాటు సేవకుడిలా పనిచేస్తాడని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి అశ్లేషరెడ్డి అన్నారు. గురువారం ఆమె షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భార్య అనురాధతో కలిసి జిల్లేడ్ చౌదరిగూడ మండలం గుంజల్‌పహాడ్, జాకారం, చేగిరెడ్డి ఘనాపూర్, కొందుర్గు మండలంలోని తంగెళ్లపల్లి, పర్వతాపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా చేగిరెడ్డి ఘనాపూర్‌లో ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీలతో మాట్లాడారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు, సత్యనారాయణరెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, బాల్‌రాజ్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

షాద్‌నగర్: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో మధురాపూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు దొడల వెంకటేశ్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి చేస్తూ పేదల సంక్షేమానికి పాటుపడుతున్న బీజేపీకి అండగా నిలవాలని సూచించారు. ఎంపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి



మొయినాబాద్: ఎలుకగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మొయినాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలుకగూడ, కుత్బుద్దీన్‌గూడ, మోత్కుపల్లి గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్లు రావుఫ్, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీహరియాదవ్, కుమార్, నాయకులు గణేశ్‌రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

చేవెళ్ల: బీఆర్ఎస్ పట్ల ప్రజలకు ప్రత్యేక అభిమానం ఉందని, కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదని చేవెళ్ల మాజీ ఎంపీపీ ఎం.బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు ప్రభాకర్‌లు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, చింటు, శేరి శివారరెడ్డి, నర్సింలు, వెంకటేశ్, కృష్ణ, రాజు, మానిక్యరెడ్డి, నరేందర్, దండు సత్తి, రాములు, ఎల్లయ్య, రాంప్రసాద్, వడ్ల శ్రీనివాస్, గణేశ్, తదితరులు ఉన్నారు.

షాబాద్: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని షాబాద్ మండల కో–ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, నాయకుడు యాదిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని హైతాబాద్, రుద్రారం, తాళ్లపల్లి, సంకెపల్లిగూడ గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఆదరణ చూసి ఓర్వలేకే విమర్శలు

షాద్‌నగర్: ప్రచారాలకు ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్‌కు మంచి స్పందన లభిస్తుందని, ఆదరణ చూసి ఓర్వలేకే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల అసెంబ్లీ ఇంచార్జి బాల్‌రాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, తిరిగి ఆయనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీ

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు: ప్రచారంలో మహిళలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలోనే ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని కిషన్‌నగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కట్టా వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. ఆగస్టు 15లోపు రైతుకు ఒకేసారి రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, మల్లారెడ్డి, రాజ్‌కుమార్, శ్రీశైలం, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కొత్తూరు: అన్ని రంగాల్లో వెనకబడిన పాలమూరు జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పలువురు నాయకులతో కలిసి తమ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా గురువారం మండలంలోని గూడూరు, మల్లాపూర్, మక్తగూడతో పాటు పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డికి పాలమూరు సెగ్మెంట్‌పై పూర్తిస్థాయి పరిజ్ఞానం ఉందన్నారు. ఆయనను గెలిపిస్తే జిల్లా సమస్యలను కేంద్రంలో వినిపించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాడని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కేశంపేట జెడ్పీటీసీ విశాల, మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, నాయకులు దయానంద్ గుప్తా, రాందాస్‌నాయక్, రఘు, సత్తయ్య, శ్రీను, వడ్డె శేఖర్, వస్పుల మహేందర్, సుదర్శన్‌గౌడ్, పాశం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం

కేశంపేట: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని లోక్‌సభ ఎన్నికల ఇన్‌చార్జి, ఫరూఖ్‌నగర్ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ, భైర్ఖాన్‌పల్లి, బోధునంపల్లి, లింగంధన గ్రామాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పాపిరెడ్డిగూడ గ్రామంలో వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ఇబ్రహీం, అబ్బి సుందరయ్య, రామస్వామి పాల్గొన్నారు.